www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 14 ఫిబ్రవరి 2024
5
తూర్పుగోదావరి

16న ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

ప్రజాశక్తి -గోకవరం

గోకవరంలో ఈ నెల 16న ఎస్‌విఆర్ ఫంక్షన్ హాల్‌లో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహిస్తామని ఎంపిపి సుంకర శ్రీవల్లి, సుంకర వీరబాబు తెలిపారు. మాజీ మంత్రి, మాజీ వైసిపి జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట నరసింహం ప్రారంభిస్తారన్నారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఎంపిపి మాట్లాడుతూ రాజమహేంద్రవరం డెల్టా ఆసుపత్రి వారిచే ఈ వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తారన్నారు. ఈ వైద్య శిబిరంలో ఆరోగ్యశ్రీపై ఉచితంగా ఆపరేషన్ చేయడంతో పాటు గుండె పరీక్షలు, ఈసిజి టెస్ట్, ఇసిజి, రక్త పరీక్షలు, అన్ని రకాల వైద్య పరీక్షలు చేస్తారని చెప్పారు. ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు. హాజరయ్యే వారు ఫోన్ ద్వారా, క్యాంపు ప్రదేశంలో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

బిజెపి పొత్తుతో కూటమికి చిక్కు

టిడిపి, జనసేనలో ఇప్పటికే కలహాలు
ఆందోళనలో టిడిపి ముఖ్యనేతలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

బిజెపితో పొత్తు జిల్లాలో టిడిపి, జనసేన కూటమికి చిక్కు తప్పదనే అభిప్రాయం కూటమి నేతల్లో వ్యక్తమవుతోంది. టిడిపి అధినేత చంద్రబాబు ఇటీవల ఢిల్లీలో బిజెపి ముఖ్యనాయకులను కలిసిన విషయం విదితమే. అయితే బిజెపితో పొత్తుపై టిడిపి అధినేత ఎటువంటి ప్రకటన చేయనప్పటికీ చర్చలు సఫలమనే వదంతులు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలోని 7 నియోజక వర్గాల్లోని టిడిపి నేతల్లో కలవరం మొదలైంది. జనసేన పార్టీతో పొత్తు నేపథ్యంలో ఇప్పటికే కేడర్‌లో అయోమయం వెంటాడుతున్న విషయం విదితమే. ఒక వైపు అధికార పార్టీ ఇప్పటికే అభ్యర్థులను దాదాపుగా ఖరారు చేయటంతో ప్రచారానికి సైతం బయలుదేరారు. టిడిపి, జనసేన పొత్తు నేపథ్యంలో ఏ సీటు ఎవరికి అభ్యర్థులు ఎవరనే స్పష్టత ఇవ్వలేదు. రాష్ట్ర రాజకీయాలకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కేంద్రబిందువైన విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే జనసేనాని పవన్ కళ్యాణ్ అత్యధిక సీట్లు కోరుతున్నట్లు ప్రచారంలో ఉంది. టిడిపి బలమైన కేంద్రాలుగా ఉన్న నియోజకవర్గాల్లో జనసేన నేతలు పోటీ చేస్తామంటూ ప్రచారం చేయడంతో టిడిపి నేతల్లో అసంతృప్తి నివురుగప్పిన నిప్పులా మారింది. తాజాగా బిజెపితో పొత్తు అనడంతో గుబులు మొదలైంది. జిల్లావ్యాప్తంగా 7 నియోజకవర్గాల్లో ఇప్పటికే సొంతపార్టీలోనే ఆశావహుల మధ్య పోటీ నెలకొంది. కొవ్వూరు రెవెన్యూ డివిజన్‌లోని నిడదవోలు, గోపాలపురం, కొవ్వూరు మూడు నియోజక వర్గాలపై తెదేపాకు బలమైన పునాది ఉంది. నిడదవోలు నియోజక వర్గంలో బూరుగుపల్లి శేషారావు, ప్రముఖ వ్యాపారవేత్త కుందుల సత్యనారాయణ టికెట్ కోసం పోటీ పడుతున్నారు. గోపాలపురం నియోజకవర్గంలో మద్దిపాటి వెంకటరాజుకు సొంత పార్టీలోనే అసమ్మతి వెంటాడుతోంది. ముప్పిడి వెంకటేశ్వరరావు టికెట్ ఆశిస్తున్నారు. కొవ్వూరు నియోజక వర్గంలో మాజీ మంత్రి జవహర్, అదే పార్టీలో మద్దిపట్ల శివరామకృష్ణ రెండు వర్గాలుగా ఏర్పడి అధినేత నుంచి ఎవరికి వారే టికెట్ ఆశిస్తున్నారు. రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలో ఆదిరెడ్డి వాసుకు దాదాపుగా అభ్యర్థిత్వం ఖరారైంది. మాజీ ఎంఎల్ఎ గన్ని కృష్ణ కూడా టికెట్ ఆశిస్తున్నారు. రూరల్ నియోజక వర్గంలో సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి వరుసగా రెండుసార్లు విజయం సాధించారు. ఈ నియోజక వర్గంలో జనసేన జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ టికెట్ ఆశిస్తున్నారు. అధినేత నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు. రాజానగరం నియోజకవర్గంలో జనసేన పోటీ చేస్తుందని జనసేనాని పవన్‌కళ్యాణ్ ప్రకటించటంతో ఇప్పటికే అక్కడ నిప్పురాజుకుంది. టిడిపి నేత బొడ్డు వెంకట రమణచౌదరి వర్గం అసమ్మతిని వెల్లడించింది. జనసేనకు సహకరించేది లేదని అధినేతకు సైతం తేల్చిచెప్పింది. మరోవైపు అనపర్తి నియోజకవర్గంలో టిడిపి మాజీ ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి అధినేత అండదండలు ఉండటంతో తన స్థానానికి ఎటువంటి ఆందోళన లేదని కేడర్‌లో ధీమా వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితులలో బిజెపితో జట్టు కడితే ఏడు నియోజకవర్గాల్లో ఏ నియోజకవర్గం కేటాయిస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో కేడర్‌లో అయోమయం నెలకొంది. అధికార పార్టీపై ఉన్న అసంతృప్తి నేపథ్యంలో టిడిపి గెలుపు ఖాయమని పొత్తుల నేపథ్యంలో గెలుపొందే సీట్లు వదులుకుంటే 2019 ఫలితాలు పునరావృతం అయ్యే అవకాశాలున్నాయనే ఆందోళన టిడిపి నేతల్లో వెంటాడుతోంది.

ఉద్యోగుల హక్కుల సాధనకు కార్యాచరణ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

ఉద్యోగుల హక్కుల సాధనకు ఐక్య కార్యాచరణ రూపొందించినట్లు ఎపి జెఎసి నాయకులు తెలిపారు. ఇరిగేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఘం కార్యాలయంలో జెఎసి ధవళేశ్వరం కన్వీనర్ శ్యామ్ జై కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకు బుధవారం నుంచి వివిధ రీతుల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఎపి ఎన్‌జిఒ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిక రాజబాబు, టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి యు.శ్రీను, వివిధ సంఘాల నాయకులైన ఎం.రమణ, కృపారావు, వీరభద్రరావు, పెద్దిరాజు, ఆనంద్ కుమార్, వెంకటేశ్వరరావు, షైనీ, లక్ష్మణుడు, సత్తిరాజు, బాగీ, సతీష్, శ్రీనివాసరాజు, ఆదిత్య వర్మ, వాసుదేవి, కె.గౌరీ శంకర్ పాల్గొన్నారు.

బంద్‌ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-గోపాలపురం

16 న జరిగే గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోరండ్ల శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. కేంద్రం తీసుకు వచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 44 లేబర్ చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్స్‌గా తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాసిందన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి -కడియం

ప్రజల సంక్షేమం, అభివృద్ధే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, వైసిపి రూరల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ అన్నారు. కడియం మండలం జేగురుపాడు, కడియంలో రూ.5.90 కోట్లుతో పలు అభివృద్ధి పనులకు మంత్రి వేణు, వైసిపి రాజమహేంద్రవరం పార్లమెంట్ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, నాయకులు, అధికారులతో కలిసి భూమి పూజ, ప్రారంభోత్సవాలు చేశారు. జేగురుపాడులో జగనన్న కాలనీలో 2,700 మంది ప్రజలకు విద్యుత్ సౌకర్యానికిగాను రూ.3 కోట్ల 58 లక్షలతో 33/11 కెవి.సబ్ స్టేషన్, విద్యుత్ లైన్లను ప్రారంభించారు. కడియంలో రూ.12 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. అంబేద్కర్ నగర్‌లో రూ.40 లక్షలతో చేపట్టిన మల్టీపర్పస్ యాక్టివిటీ కమ్యూనిటీ సెంటర్ పనులను, రూ.11 లక్షలతో నిర్మిస్తున్న వాలీబాల్ కోర్టు పనులను పరిశీలించారు. అరుంధతి పేటలో రు.40 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ సెంటర్‌కు, కెనాల్ రోడ్డులో రూ.75 లక్షలతో నిర్మించనున్న రైతు బజార్, జిల్లా పరిషత్ పాఠశాలలో రూ.2 లక్షలతో నిర్మించనున్న వాకింగ్ ట్రాక్ పనులు, రూ..24 లక్షలతో జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్మించనున్న ఓపెన్ జిమ్, క్రికెట్ ప్రాక్టీస్ నెట్, వాలీబాల్ కోర్టు పనులకు మంత్రి భూమి పూజ చేశారు. జక్కంపూడి నగర్‌లో చిలుకూరు బ్రదర్స్ నిర్మించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, జక్కంపూడి రామ్మోహన్ రావు విగ్రహాలను మంత్రి వేణు ఆవిష్కరించారు. గ్రామంలో అన్ని సామాజిక వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఇ టివివిఎస్ఎన్.మూర్తి, తహశీల్దారు రమాదేవి, ఎంపిడిఒ జిఆర్.మనోజ్, వైసిపి మండల అధ్యక్షుడు యాదల సతీష్ చంద్ర స్టాలిన్, రాష్ట్ర కార్యదర్శి గిరిజాల బాబు, ఈలి గోపాలం, తాడాల చక్రవర్తి, దాసరి శేషగిరి, బట్టు చిన్ని పాల్గొన్నారు.

కడియంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి వేణు గోపాలకృష్ణ

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను పరిశీలించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

బూత్ లెవెల్ అధికారులు తమకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల్లో ప్రాథమిక సౌకర్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కమిషనర్ కె.దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం నగరంలోని జైల్ వార్డెన్స్ లైన్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాల, క్వారీపేట మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, క్వారీపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాల, సిద్ధార్థ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాల, మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ఉన్నత పాఠశాల, బత్తుల మల్లికార్జునరావు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాల, శ్రీకంటిపూడి రామారావు మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, కుసుమ నాగన్న మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలలు, పలు ప్రైవేట్ భవనాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బూత్ లెవెల్ అధికారులు కొత్తగా నమోదైన ఓటర్లను కూడా కలుపుకుని తమ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు 1400 మంది కన్నా ఎక్కువ ఉంటే ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలన్నారు. బూత్ లెవెల్ అధికారులు తమ పరిధిలో అర్హత కలిగిన వారికి హోమ్ ఓటింగు సౌకర్యం కల్పించాలో లెక్క తేల్చాలని, ఓటరు అంగీకారంతోనే హోమ్ ఓటింగు సిఫార్సు చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఇఇ ఆర్‌విఎస్.శేషగిరిరావు, ఎలక్షన్ డిటి.పవన్ కుమార్, సెక్టర్ అధికారులు పాల్గొన్నారు.

అల్లూరి విగ్రహం పునఃప్రతిష్టకు వినతి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

అల్లూరి సీతారామరాజు చదువుకున్న ఉల్లితోట బంగారయ్య స్కూల్లో ఆయన విగ్రహాన్ని తొలగించారని, వెంటనే పునఃప్రతిష్టించాలని కలెక్టర్ కె.మాధవీలతకు అల్లూరి సీతారామరాజు యువజన సంఘం అధ్యక్షుడు పడాల వీరభద్రరావు వినతిపత్రం అందజేశారు. నాడు-నేడు పనుల్లో భాగంగా అల్లూరి విగ్రహాన్ని తొలగించి ఏడాది కావస్తోందని తెలిపారు. స్కూలుకు అల్లూరి పేరు పెట్టాలని రెండుసార్లు వినతిపత్రాలు అందజేశామని చెప్పారు. అంతేకాక నాడు-నేడు పనుల పేరుతో స్కూల్లో ఉన్న భారీ నేరేడు, చింత చెట్లు కూలదోసి అమ్మేసుకున్నారని, సంవత్సరం కావస్తున్నా నాడు-నేడు పనులు పూర్తి కాకపోవడంపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. దీనిపై కలెక్టర్ వెంటనే అల్లూరి విగ్రహం పునఃప్రతిష్టకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



వినతిపత్రం అందిస్తున్న పడాల వీరభద్రరావు



ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో తిరుమలరావు

జెఇఇ మెయిన్స్‌లో తిరుమల ప్రభంజనం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

దేశవ్యాప్తంగా నిర్వహించిన జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో రాజమహేంద్రవరంలోని తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. యు.సుధీర్, ఎన్.యశ్వంత్, ఎంజివి.మహేష్ 99.99 పర్సంటైల్ సాధించారని, ఆర్.పవిత్ర 99.96, బి.సాయి నరేన్ 99.96, ఎం.వినేష్ కుమార్, 99.93, ఎంఆర్ఎస్‌విస్. శ్రీమణికంఠ 99.93, బి.నవదీప్ పవన్ 99.92, జి.ఎన్ దుర్గాసాయి 99.92, కె.సిద్దార్థ్ 99.90, ఎన్.హార్థిక్ 99.90 పర్సంటైల్ సాధింఎగా 99.90 పర్సంటైల్ 11 మంది, 99.0 పర్సంటైల్‌పైన 120 మంది, 98 పర్సంటైల్ పైన 217 మంది, 95 పర్సంటైల్ పైన 463 మంది, 90 పర్సంటైల్ పైన 756 మంది సాధించారని ఆయన తెలిబీవనెఖ. సుమారు 650 మంది పైన విద్యార్థులు తమ పర్సంటైల్ స్కోర్లతో NIT లేదా IIITలలో సీట్లు సాధించగలరని తెలిపారు. విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపల్ వి.శ్రీహరితో కలిసి ఆయన అభినందించారు.

విద్యా వనరుల కేంద్రంగా స్కూల్ కాంప్లెక్స్‌లు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్కూల్ కాంప్లెక్స్‌లను ఉపాధ్యాయులకు విద్యా వనరుల కేంద్రాలుగా వినియోగించుకోవాలని జిల్లా సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఎస్.సుభాషిణి అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్లు తమ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలల సమగ్ర సమాచారాన్ని తమ వద్ద అప్డేట్ చేసుకుని ఉంచుకోవాలన్నారు. పాఠశాలలో జరుగుతున్న విద్యా అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో అమలు చేస్తున్న తరల్, ఎఫ్ఎల్ఎన్ వంటికార్యక్రమాలను పర్యవేక్షించి సూచనలు ఇవ్వాలన్నారు. ప్రతి నెలా ఆఖరి వారంలో నిర్వహించే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో ఉపాధ్యాయులకు తాము పరిశీలించిన అంశాలపై సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్ కుమార్, ఎంఇఒ ఎ.దుర్గాతులసీదాస్ పాల్గొన్నారు.

కార్టూన్ 'నిజం'



గోదావరి బాలోత్సవంలో 'శ్రీ శివానంద' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

ఇటీవల నగరంలో నిర్వహించిన గోదావరి బాలోత్సవం పిల్లల పండుగలో ధవళేశ్వరంలోని శ్రీ శివానంద స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 7 విభాగాల్లో స్కూల్ విద్యార్థులు మూడు ప్రథమ బహుమతులు, ఒక ద్వితీయ బహుమతి, మూడు గృతీయ బహుమతులను సాధించారు. విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపల్ బండారు సూర్యకాంత లక్ష్మి, బండారు శ్రీనివాస్, బండారు రవీంద్ర అభినందించారు.

జనసేన ప్రచార కో ఆర్డినేటర్‌గా శివ

ప్రజాశక్తి-కడియం

జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటర్‌గా బుర్రిలంకకు చెందిన యువనేత, రక్తదాత గెడ్డం శివ నియమితులయ్యారు. ఆయన 25 ఏళ్లుగా చిరు సేవాసమితి అధ్యక్షునిగా ఉంటూ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. శివకు పలువురు అభినందనలు తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన రాష్ట్ర కమిటీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని శివ తెలిపారు.

పరామర్శిస్తున్న వెంకటరమణ చౌదరి

పలువురికి వెంకటరమణ పరామర్శ

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబాలను, గాయపడిన పలువురిని టిడిపి రాజానగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి మంగళవారం పరామర్శించారు. బొబ్బిల్లంక గ్రామానికి చెందిన దాసరి నాని రోడ్డు ప్రమాదానికి గురవగా ఆయనను, అనారోగ్యంతో బాధ పడుతున్న తరిగొప్పల పుల్లారావును, ముగ్గళ్ల గ్రామంలో కాలు విరిగిన కురుకూరి శ్రీనివాస్‌రావు కుమారుని, పెనుగుల రవి నానమ్మ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను, కొట్టే ప్రసాద్ కుటుంబ సభ్యులను బొడ్డు పరామర్శించారు. మాజీ ఎంపిటిసి గాడి నాగేశ్వరరావు, యలమాటి పూసలుకు మాతృ1వియోగం కలగడంతో ఆయనను, తోట రామకర్పష్ణ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లులో సుగర్ ఫ్యాక్టరీ నుంచి ఇందిరమ్మ కాలనీ, జగనన్న కాలనీ వెళ్లే రోడ్డుకు వైసిపి కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, గోపాలపురం ఎంఎల్ఎ తలారి వెంకట్రావు మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం టిటిడి కళ్యాణ మండపంలో వైసిపి సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పార్టీ సభ్యులు, మండల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అధికారుల పాత్ర చాలా కీలకమన్నారు. ప్రభుత్వ అధికారులు సేవాభావంతో పని చేయాలని, అప్పుడే ఆ ప్రభుత్వానికి పేరు వస్తుందని చెప్పారు. పార్టీ నాయకులు గ్రామ సమస్యలు ఉంటే అధికారులతో కలిసి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వైసిపి రాజమండ్రి పార్లమెంట్ ఇన్‌ఛార్జి డాక్టర్ గూడూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ప్రజల్లోకి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మట్టా వీరాస్వామి, గ్రామ సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, వైసిపి మండల అధ్యక్షుడు చెల్లింకల దుర్గా మల్లేశ్వర రావ్, జుట్ట ఏడుకొండలు, ఎ.దొరయ్య, షేక్ సర్దార్ పాషా, ఎంపిడిఒ ఎన్.బుజ్జి పాల్గొన్నారు.

పలుచోట్ల జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి-యంత్రాంగం

కడియం మండలం పొట్టిలంక గ్రామంలో సచివాలయం- 1 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం డాక్టర్ ఎన్.జెస్సీసుప్రియ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరంలో 454 మంది పేషెంట్లకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. 28 మందికి కంటిపరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యశ్రీకి ఒకరిని రిఫర్ చేసారు. ఈ శిబిరంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఆర్.ఎస్.ఆర్. స్వరూప్, ఆర్థోపెడిక్ డాక్టర గౌస్ బేగ్ అగర్వాల్, సిబ్బంది వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తపల్లి సత్యవతి, పంచాయతీ కార్యదర్శి తాతారావు, వైసిపి నాయకులు కొత్తపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **గోపాలపురం** జగన్నాథపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో సర్పంచ్ ఈర్పిన రామ సత్యవతి, వైస్ ఎంపిపి వంగా నారాయణమ్మ మాట్లాడారు. 104 వాహనం ద్వారా ప్రతి గ్రామంలో వైద్యులు వైద్య సేవలు అందించారని తెలిపారు. జగనన్న వైద్య సురక్ష కార్యక్రమం సామాన్య, నిరుపేద ప్రజలకు వరమని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో నిరుపేదల ఆర్థిక అభివృద్ధికి సంక్షేమ పథకాలు అందించడం, మరోపక్క అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి జగనన్న వైద్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పిహెచ్‌సి వైద్యులు ఎండి ఆలీ, నవీన్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **గోకవరం** ఇటికాయలపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైసిపి ఎస్‌సి సెల్ జోనల్ ఇన్‌ఛార్జి గుల్లా ఏడుకొండలు మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రజలకు అందిస్తున్న అనేక సంక్షేమ అభివృద్ధి ఫలాలతో రాష్ట్రం పేదరికాన్ని అధిగమించిందని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రూపుదిద్దుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ గంగరాజు, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కడియంలో కిట్లు అందజేస్తున్న సిబ్బంది

గోకవరంలో కిట్లు అందిస్తున్న ఏడుకొండలు

సంఘ సంస్కర్త యోగి వేమన

ప్రజాశక్తి -దేవరపల్లి

యోగి వేమన గొప్ప సంఘ సంస్కర్త అని మానవత సంస్థ మండల చైర్మన్ బలుసు సత్యనారాయణ అన్నారు. పల్లంట్ల గ్రామంలో యోగి వేమన అభ్యుదయ సంఘం అధ్యక్షుడు కూచిపూడి సత్యనారాయణ ఆధ్వర్యాన మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో వేమన విగ్రహానికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా కవి, సంఘసంస్కర్త యోగి వేమన పద్యం వినని తెలుగువారు ఉండరన్నారు. మానవత కో చైర్మన్ పప్పు వెంకట రామారావు వేమన పద్యాలు పాడారు. వేమనను ఆదర్శంగా తీసుకుని వివాహాలు చేసుకున్న ఉండవల్లి కృష్ణారావు, ప్రభావతి దంపతులను, కొత్తగుండి రత్నాజీ దంపతులను ఘనంగా సన్మానించారు. ఉండవల్లి కృష్ణారావు మాట్లాడుతూ మంత్రాలూ తంత్రాలూ లేకుండా రెండు కాగితాలు రాసుకుని దండలు మార్చుకుని తాము వివాహం చేసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మానవత ఉపాధ్యక్షుడు ఆచంట సుభాష్ చంద్రబోస్, అడ్వకేట్ కెవివి.సత్యనారాయణ, నలమాటి రామారావు, జలజాక్షి, కూచిపూడి హనుమంతరావు పాల్గొన్నారు.



వేమనకు అంజలి ఘటిస్తున్న సభ్యులు

మృతుల పేర్లను తొలగించాలి

ప్రజాశక్తి-గోపాలపురం

మండల కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.శివజ్యోతి, వెల్ఫేర్ అసిస్టెంట్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఆర్‌ఒ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో మృతి చెందిన, విదేశాల్లో ఉన్న వారి ఓట్లను పరిశీలించి తొలగించాలని, ఫారం ఆరు ఏడు ఎనిమిదిలను విధిగా పరిశీలించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిటి కృష్ణ, విఆర్‌ఒలు, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

బర్ల బాబురావుపై కేసు నమోదు

ప్రజాశక్తి - సీతానగరం

బాధిత మహిళకు అండగా ఉండి న్యాయం చేయాలని పోరాడుతున్న బిసి నాయకుడు బర్ల బాబూరావును పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. రాజమహేంద్రవరం కోర్టుకు వచ్చిన బాధిత మహిళ షేక్ ఆషాను బాబూరావు కలిసి, ఆమెకు ధైర్యం చెప్పారు. అప్పటికే మఫ్టీలో ఉన్న పోలీసులు ఉన్నతాధికారులకు తెలిపి తనను అదుపులోకి తీసుకొని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారని బాబూరావు తెలిపారు. దీంతో రాజమహేంద్రవరానికి చెందిన బిసి నాయకురాలు హారిక, ముస్లిం నాయకులు షేక్ సుభాన్, బొమ్మల దత్తు, కురగంటి సతీష్ కొంతమంది బిజెపి నాయకులు, బిసి సంఘాల నాయకులు పెద్ద ఎత్తున త్రీ టౌన్ వద్ద నాలుగు గంటలసేపు నిరసన తెలిపారు. దీనిపై అధికారులు స్పందిస్తూ బాధితురాలు ఆషాకు పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. బాబూరావును విడుదల చేశారు.

కొబ్బరి, కోకో తోటల పరిశీలన

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలో కొబ్బరి, కోకో తోటలను వ్యవసాయం శాస్త్రవేత్తలు మంగళవారం పరిశీలించారు. కొచ్చిన్‌లోని కొబ్బరి అభివృద్ధి సంస్థ, జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో చాగల్లు, చిక్కాల, కలవలపల్లిలో తోటలను వారు పరిశీలించారు. వ్యాధిగ్రస్తమైన ఉత్పత్తి లేని కొబ్బరి చెట్లను తొలగించుకోవాలని రైతులకు సూచించారు. ఎరువులు, నీటి యజమాన్యం ద్వారా ఉత్పత్తి, దిగుమతులను పెంచుకోవచ్చని చెప్పారు. అంబాజీపేట కొబ్బరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త రుగోస్ తెల్ల దోమ సస్యరక్షణ వ్యాప్తి, లక్షణాలపై అవగాహన కల్పించారు. ఎడి కుమార్, జయశ్రీ, డిడి సుజాత, సుజాత, ఆర్ఎన్.దాస్, కిరణ్, సిహెచ్ శ్రీనివాస్, విహెచ్ఎ అశోక్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ ప్రదర్శనకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

గురువారం జరుగనున్న తూర్పు గోదావరి జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ మనక్-2022-23 ప్రదర్శనకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు డివైఇఒ ఇవిబిఎస్ నారాయణ తెలిపారు. స్థానిక లలితా నగర్‌లోని సిజిటిఎం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఈ సాయంత్రం నిర్వాహక కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. రేపు అనగా 14వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఎంపికైన ప్రాజెక్టుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుందన్నారు. ఎంపికైన వారు తమ ప్రదర్శనల సామగ్రిని తమకు కేటాయింపబడిన రూమ్‌లో భద్రకుని 15వ తేదీ ఉదయం 8.30 గంటలకు హాజరవ్వాన్నారు. ఎక్కడా ఏ విధమైన లోటూ రాకుండా కమిటీ సభ్యుల పర్యవేక్షణ ఉండాలన్నారు. మంచినీరు, విద్యుత్, శానిటేషన్, మెడికల్ మున్నగు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ జివిఎన్ఎస్.నెహ్రూ, అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్ కుమార్, రూరల్ ఎంఇఒ ఎ.దుర్గాతులసీదాస్, కమిటీ సభ్యుడు కోలా సత్యనారాయణ, మంగిన రామారావు, రమణరావు, గణపతిరావు, పుప్పాల బాపిరాజు, సిజిటిఎం పాఠశాల హెచ్ఎం ఎ.లిడియా గ్రేస్, కె.రాజు, మల్లిపూడి రాజు, కెవి.మునీశ్వర రావు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన పెందుర్తి అభిరామ్

ప్రజాశక్తి-సీతానగరం

మాజీ ఎంఎల్ఎ పెందుర్తి వెంకటేష్ తనయుడు పెందుర్తి అభిరామ్ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాజానగరం నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, తెలుగుదేశం విజయానికి చేస్తున్న కృషిని వివరించారు.

యువకునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కోటనందూరు

తుని పట్టణానికి చెందిన తిరుమలనేడి సాయి గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సాధించడంతో సాయి తల్లిదండ్రులు స్థానిక నాయకులతో కలిసి మంగళ వారం మంత్రి దాడిశెట్టి రాజాను మర్యాదపూర్వకంగా కలిశారు. 37 మిల్లీమీటర్ల పొడవు, 41 మిల్లీమీటర్ల వెడల్పు, 43 మిల్లీమీటర్ల ఎత్తు 33 గ్రాముల బరువుతో అతి చిన్న వాషింగ్ మిషన్ తయారుచేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో స్థానాన్ని సాధించాడని వివరించారు. మరిన్ని రికార్డులు సాధించాలని కోరుతూ సాయికి మంత్రి రాజా ఆర్థిక సాయాన్ని అందచేశారు.

విద్యార్థులకు స్టీల్ కంచాల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు కంచాలను పంపిణీ చేశారు. మిషన్ అన్నపూర్ణ సహాయనిధి వ్యవస్థాపకుడు దేవత రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం వివేకానంద మున్సిపల్ యూపి పాఠశాల, దర్గాపేటలోని సాగర్ ప్రైమరీ పాఠశాల, కొత్తపేటలోని ప్రైబరీ పాఠశాల విద్యార్థులకు రూ.25 వేలు విలువచేసే 260 స్టీల్ కంచాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మోజు లక్ష్మి, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

తపాలా శాఖ సేవలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

తపాలా శాఖ అందిస్తున్న సేవలపై మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండలంలోని గోరింట గ్రామంలో తపాలా శాఖ సిబ్బంది తపాలా శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను అవగాహన ర్యాలీ ద్వారా వివరించారు. ఇంటింటికీ తిరిగి ఆర్‌డి, ఎస్‌బి, ఆర్‌పిఎల్ఐ, పిఎల్ఐ, పిపిఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, పొదుపు పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేల్ ఓవర్ సిఎల్ త్రిమూర్తులు, బిపిఎం రామలక్ష్మి, రవి, ఈశ్వరరావు, రాజేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల మధ్య ఉద్రిక్తత

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఇళ్ల స్థలాల కేటాయింపుల్లో తలెత్తిన సమస్యతో రెండు గ్రామాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. మంగళవారం ఇసుకపల్లి, ఉప్పరగూడెం ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు నాగులపల్లి ఉప్పరగూడెం ఆనుకుని ఉన్న స్థలాలను అప్పగించేందుకు అధికారులు ప్రయత్నించారు. దీంతో తమకు కాకుండా వేరే గ్రామాలకు చెందిన వారికి ఇక్కడ ఎలా ఇస్తారంటూ ఆ గ్రామ లబ్ధిదారులు అధికారులను నిలదీశారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి నెలకుంది.

ఈ నేపథ్యంలోనే పోలీసుల రంగప్రవేశంతో సద్దుమణిగింది. తమ గ్రామాన్ని ఆనుకుని సేకరించిన భూమిలో తమకు స్థలాలు ఇచ్చి మిగిలిన స్థలాల్లో ఎవరికిచ్చిన మాకు ఇబ్బంది లేదని నాగులపల్లి ఉప్పరగూడెం గ్రామ పెద్దలు స్పష్టం చేశారు. అలాకాకుండా నాగులపల్లి ఉప్పరగూడెం వారికి పొన్నాడలో ఇచ్చి నాగులపల్లి ఉప్పరగూడెంలో ఉన్న భూమిలో ఇసుకపల్లి ఉప్పరగూడెం వారికి ఇస్తే ఇరు గ్రామాల మధ్య గొడవలు జరిగే అవకాశం ఉందని, కావున అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి సారించి ఇరు గ్రామాలకు సమ్మతమైన రీతిలో సమస్యను పరిష్కరించాలని ఆయా గ్రామాల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పలువురికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఫార్మసీ కళాశాలలో మంగళవారం విద్యార్థులు మరియు సిబ్బంది కోసం అపోలో షైన్ ఫౌండేషన్‌తో కలిసి ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో కంటి వైద్య నిపుణులు, దంతవైద్యులు విద్యార్థులను, సిబ్బందిని పరీక్షించి తగు సూచనలు సూచించారు. గుండె పరీక్ష, సాధారణ ఆరోగ్య పరీక్షల ఆరోగ్య శిబిరం ఈ నెల 14న జరుగుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ డి.సతీస్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అపోలో షైన్ ఫౌండేషన్ వైద్యులు, నర్సులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పరిణయశ్రీ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పిఎసిఎస్ అధ్యక్షునికి సన్మానం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

పిఎసిఎస్ అధ్యక్షునిగా నియమితులైన ఓలేటి వీరభద్రరావును తిరుమలలోని అతని స్వగృహంలో వేద గాయత్రి బ్రహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడు అవసరాల కిషోర్ మాట్లాడుతూ రైతు సమస్యలు తెలిసినవాడు, సౌమ్యుడు, స్నేహశీలి అయిన చంటిబాబును పిఎసిఎస్ అధ్యక్షునిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వై.శేఖర్, ఎన్.చిట్టి బాబు, నరసింహారావు, రమణారావు, రవి పాల్గొన్నారు.

సొంతింటి కల నెరవేర్చిన సిఎం జగన్

సభలో మాట్లాడుతున్న మంత్రి వేణు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

నవరత్నాల్లో భాగంగా పేదలకు సొంతింటి కలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిదేనని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, వైసిపి రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం తొర్రేడు గ్రామంలోని జగనన్న హౌసింగ్ కాలనీలో రూ.3.5 కోట్లతో నిర్మించిన 33/11 కెవి.విద్యుత్ సబ్ స్టేషన్, రూ.56.70 లక్షలతో నిర్మించిన రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్‌ను మంత్రి వేణు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 31 లక్షల మంది అర్హులైన అక్క చెల్లెమ్మల పేరున ఉచితంగా ఇంటి స్థల పట్టాలను అందించడమే కాక వారి సొంతింటి కలను సాకారం చేసిన ఘనత సిఎం వైఎస్.జగన్‌కే దక్కుతుందన్నారు. జగనన్న కాలనీల్లో అంతర్గత రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించి ఇచ్చిన హామీలను జగనన్న ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. నేడు జగనన్న కాలనీలో రూ.3.5 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్, కాలనీలో విద్యుత్ లైన్ నిర్మాణం వంటి పనులను శర వేగంగా పూర్తి చేసామన్నారు. తొర్రేడు గ్రామ ప్రజలకు తాగునీటి కోసం రక్షిత మంచినీటి అందించేందుకు జల జీవన్ పథకంలో భాగంగా గ్రామీణ నీటి సరఫరా సంస్థ ద్వారా రూ.56.70 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించామన్నారు. తొర్రేడు గ్రామ ప్రజల తాగు నీటి అవసరాలు పరిష్కరించే విధంగా ఇంటింటికీ కుళాయిలు, పైపు లైన్లతో కనెక్షన్లను అందించామని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తాగునీటి కుళాయిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఇ టివిఎస్ఎన్.మూర్తి, ఎఇ నారాయణరెడ్డి, ఎంపిడిఒ డి.శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షుడు ఉప్పులూరి సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ చిట్టూరి వెంకట్రావు, స్థానిక నాయకులు దండమూడి అర్జునరావు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలపై ఆందోళన బాట

సమావేశంలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి-గోకవరం (కోరుకొండ)

ఉద్యోగుల సమస్యలపై ఆందోళన బాట తప్పదని ఎపి జెఎసి నాయకులు స్పష్టం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి కోరుకొండ యూనిట్ అధ్యక్షుడు చొల్లంగి త్రినాథ్ సూర్యకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెఎసి రాష్ట్ర నాయుకుడు డివి.వేణుమాధవ్, రాజమండ్రి యూనిట్ ఉపాధ్యక్షుడు ఎం.మాధవరావు మాట్లాడుతూ ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో ఉద్యోగులకు న్యాయం చేసింది ఏమీ లేదన్నారు. 14వ తేదీ నుంచి తమ కార్యాలయాల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలని, 15, 16 తేదీల్లో భోజన విరామ సమయంలో నిరసనలు, 17న భారీ ర్యాలీ నిర్వహించాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి మన సమస్యలు తెలిసే విధంగా ఎపి జెఎసి పిలుపును జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.విజయకృష్ణ, యుటిఎఫ్ నాయకులు మోహన్, పిఆర్‌టియు నాయకులు నాగేశ్వరరావు, ఝాన్సీ పాల్గొన్నారు.

బ్రాహ్మణుల ఆర్థిక స్వావలంబనకు కృషి

సమావేశంలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

బ్రాహ్మణుల సంక్షేమానికి టిడిపి, జనసేన పెద్ద పీట వేస్తున్నాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం టిడిపి, జనసేన ఆధ్వర్యాన హోటల్ జగదీశ్వరిలో బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిడిపి ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య, మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన రాజమండ్రి సిటీ ఇన్‌ఛార్జి అత్తి సత్యనారాయణ, అధ్యక్షుడు వై.శ్రీను, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యనమండ్ర సాయిసురేష్ పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వంలో బ్రాహ్మణులకు అనేక అభివృద్ధి పథకాలు అమలు చేసినట్టు గుర్తు చేశారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహకారం అందించినట్టు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. టిడిపి, జనసేన కూటమి ద్వారా మాత్రమే సుస్థిర ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నగర అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావు, ముత్యా సత్తిబాబు, భమిడిపల్లి బాబు, నిమిషకవి వెంకటేష్, కోలగంటి రమేష్, భాగవత అయ్యప్ప, మజ్జి రాంబాబు, ఇన్నమూరి రాంబాబు, మిస్కా జోగినాయుడు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న వాసు

పేదల ఆరోగ్య సంరక్షణకు కృషి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

పేద, మధ్య తరగతి ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యమే తమ ధ్యేయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 44, 47 డివిజన్లకు సంబంధించి ఇంద్ర సత్య నగర్ పుంత రోడ్డులో భవాని చారిటబుల్ ట్రస్ట్, వాసవి శ్రీమల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. వైద్య పరీక్షలు అనంతరం అవసరమైన వారికి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బుడ్డిగ రాధ, యాళ్ల ప్రదీప్, జవ్వాది మురళి, పాలవలస భద్రం, బేసరి చిన్ని, కవులూరి వెంకట రావు, సంసాని ప్రసాద్, అగురు ధన్‌రాజ్, కంటిపూడి శ్రీనివాస్, వంజరపు శంకర్, కె.శ్యామల, మోతా నాగలక్ష్మి, వేణు, బోను ఈశ్వరి కర్జం లక్ష్మీ నాయుడు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలి


గంగలకుర్రులో బాబు ష్యూరిటీ కార్యక్రమంలో టిడిపి నాయకులు

ప్రజాశక్తి-అంబాజీపేట

వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలకు వివరించి, చైతన్య పరుస్తున్నామని క్లస్టర్ ఇన్చార్జ్ నాగాబత్తుల వెంకట సుబ్బారావు అన్నారు. గంగలకుర్రులో దూనబోయిన బాబి ఆధ్వర్యంలో మంగళవారం 134,135 క్లస్టర్ లలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గూడాల ఫణి, గ్రామ నాయకులు యర్రంశెట్టి వీరభద్రరావు, కమిడి వివి.సత్యనారాయణ, అధికారపు బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

టేకిలో 'బాబు ష్యూరిటీ'

కపిలేశ్వరపురం మండలంలోని టేకి గ్రామంలో మంగళవారం 2వ రోజు నిర్వహించిన 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమంలో ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పార్టీ శ్రేణులతో కలసి ఇంటింటికీ పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతోందని, ఈ పాలన నుంచి ప్రజలు విముక్తి కోరుకుంటున్నారని రాష్ట్రాన్ని కాపాడాలంటే టిడిపి - జనసేన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలంతా పని చేయాలని కోరారు. వైసిపి ప్రభుత్వంలో నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్ చార్జీలు, పెట్రోల్, గ్యాస్ చార్జీలు విపరీతంగా పెంచడమే కాకుండా చెత్తపై కూడా పన్ను వేసిందని విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఒఎన్‌జిసి ఇడితో ఎంఎల్ఎ భేటీ

ప్రజాశక్తి - యానాం

యానాం మత్స్యకారులకు ఒఎన్‌జిసి నుంచి రావాల్సిన నష్టపరిహారం వ్యవహారంపై ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆ సంస్థ ఇడితో భేటీ అయ్యారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ మత్స్యకారులకు సంబంధించి వేట నష్టపరిహారంపై చర్చించినట్లు తెలిపారు. పరిహారం ప్రభుత్వ ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు మొత్తం 5,462 మందికిగాను ఎలాంటి అనుమతులు రాలేదని రత్నేష్ కుమార్ తెలిపార న్నారు. అయితే లబ్ధిదారుల జాబితాలో ఎలాంటి లోపాలు లేవని, ప్రభుత్వానికి పూర్తి నివేదిక పంపినట్లు తెలిపారు. మత్స్యశాఖ సెక్రటరీతో ఫోన్లో మాట్లాడినట్లు తెలిపారు. మత్స్యకారులకు నష్ట పరిహారం బ్యాంక్ ఖాతాలో జమ చేయబడు తుందని, ఎవరు ఆందోళన చెందవద్దన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్ సురేష్ బాబు

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ సురేష్ బాబు, పట్టణ టౌన్ ప్లానింగ్ అధికారి సుప్రియ తదితరులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక వసతులు ర్యాంప్, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా పరిశుభ్రత తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. స్థానిక గొల్లపుంత కాలనీలోని ఎస్‌విఎస్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో వేసిన ఇసుక, కంకర తదితర నిర్మాణ పనుల సామగ్రిని తొలగించాలని ఆదేశించారు. వీరి వెంట ఆర్ఐ గౌరీ, విఆర్ఒ రాముడు, సచివాలయ సిబ్బంది దొరబాబు,అశోక్ లు ఉన్నారు.


పాల్గొన్న 'ఆర్ఎఎఫ్,' కొత్తపేట డిఎస్‌పి, రూరల్ సిఐ, ఎస్ఐలు

కొత్తపేటలో ఆర్ఎఎఫ్ కవాతు

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేటలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఎఎఫ్) స్థానిక పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కవాతు నిర్వహించారు. రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఈ కవాతును నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి కవాతు ప్రారంభమై మెయిన్ రోడ్డు మీదుగా కమ్మిరెడ్డి పాలెం మారుతి సెంటర్, పలివెల వంతెన వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో కొత్తపేట డిఎస్‌పి కెవి.రమణ, రూరల్ సిఐ రామ్ కుమార్, ఎస్ఐలు అశోక్, జ్వాలా సాగర్, శశాంక తదితరులు పాల్గొన్నారు.

17న వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 17న వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ కాకినాడ అధ్యక్షులు గోపి కాశీవిశ్వనాథ్ తెలిపారు. 'ప్రపంచ శాంతిలో యువత పాత్ర' అనే అంశంపై నిర్వహిస్తున్న వ్యాసరచన పోటీలకు సంబంధించిన గోడ పత్రికను మంగళవారం రాజీవ్ గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో 8, 9, 10 తరగతి విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్, గవర్నమెంట్, జిల్లా పరిషత్ పాఠశాలలో చదువు తున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. రోటరీ క్లబ్ కాకినాడ కార్యదర్శి అరిగెల బాబి మాట్లాడుతూ ఈ పోటీల్లో విజేతలకు నగదు బహుమతిని ప్రదానం చేయటం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎస్‌విఎల్.రాజు, రోటరీ క్లబ్ సభ్యులు పివి. సుబ్బారావు, ఈశ్వర్‌రావు, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

ప్రజాశక్తి - తాళ్లరేవు

వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ అన్నారు. నాడు- నేడు కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి పై అంతస్తు భవన నిర్మాణాన్ని నాబార్డు నిధులు రూ.4.4 కోట్లతో నిర్మించారు. ఆ భవనాన్ని మంగళవారం ఎంఎల్ఎ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి విద్యా, వైద్య రంగాల్లో అనేక సంస్కరణలను తీసుకొచ్చారని తెలిపారు. మండలంలో నిరుపేదలు ఎక్కువగా ఉంటారని, వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేశామన్నారు. ఇకపై ఒక్క కేసు కూడా కాకినాడ వెళ్లకుండా మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని దేవి, జడ్‌పి మాజీ చైర్మన్ దున్న జనార్దనరావు, పార్టీ నాయకులు కాదా గోవింద్‌కుమార్, రాయుడు గంగాధర్, ఎంపిటిసి సభ్యులు చిట్టూరి లలిత పద్మ, ఆసుపత్రి కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఫుడ్ పాయిజన్‌కు కారకులపై చర్యలకు డిమాండ్



మాట్లాడుతున్న బిఎస్‌పి, పిడిఎస్‌యు నాయకులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

నియోజకవర్గం లోని ఆదివారపుపేటలో గల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆదివారం 52 మంది పిల్లలకు ఫుడ్ పాయిజన్‌కి కారణం అయినవారిపై చర్యలు తీసుకోవాలని బిఎస్‌పి ఎంఎల్ఎ అభ్యర్థి సుబ్బుభాయ్ డిమాండ్ చేశారు. మంగళవారం వారు పిడిఎస్‌యు నాయకులతో కలిసి గురుకుల హాస్టల్ విద్యార్థులను పరామర్శించారు. అనంతరం విద్యార్థులను ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా ప్రిన్సిపల్ ఎన్‌వి.నాగేశ్వరరావు తో మాట్లాడారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వారికి వివరించారు దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు ప్రిన్సిపల్ కు సూచించారు పిడిఎస్‌యు నాయకులు సిద్ధు, బిఎస్‌పి జిల్లా నాయకుడు ప్రత్తిపాటి బుల్లి రాజు, బిఎస్‌పి రామచంద్రపురం సిటీ అధ్యక్షులు షేక్ అలీ హుస్సేన్ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా విద్యార్థులను పరామర్శించిన వారిలో ఎంపీ సుభాష్ చంద్రబోస్, వైసిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్, టిడిపి నాయకులు రెడ్డి సుబ్రమణ్యం, ఎంపిపి అంబటి భవాని, మున్సిపల్ చైర్మన్, గాదంశెట్టి శ్రీదేవి, తదితరులు విద్యార్థులు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

దస్తావేజులు పోయినవి

తెలంగాణా రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, ఉప్పల్, డోర్ నెం. 2-11-25సి-1, అన్నపూర్ణ నగర్, ఆంధ్రాబ్యాంకు ఎదురుగా నివసించుచున్న **బోనం బాలా త్రిపురసుందరి,** W/o. ఎం.వెంకటేష్ తెలియజేయునది...

నాకు తెలంగాణా రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, శేరిలింగంపల్లి GHMC నందలి రాయదుర్గ్ పన్మక్త గ్రామం నందు నంది హిల్స్ **R.S. No. 5/3** లో **Plot No. 257/B, 688.88 sq.yds site** కలదు. సదరు ఆస్తికి సంబంధించిన **డాక్యుమెంట్స్ మరియు లింక్ డాక్యుమెంట్స్ ఒరిజినల్స్ 1) D.No. 13315/2021, Dt. 8-3-21, 2) 19-5-2005** తేదీ గల **Sale Deed. 3) Dt. 2-5-16 Sale Deed No. 3125/2016, 4) GPA డాక్యుమెంట్ నెం. 26/2016, Dt. 5-01-2016, 5) GPA డాక్యుమెంట్ నెం. 27/2016, Dt. 5-01-2016,** మరియు సదరు ఆస్తికి సంబంధించిన **EC** మొత్తం డాక్యుమెంట్లను ది. **07-2-2024**న వెంట పెట్టుకొని హైదరాబాద్ నుండి మాకు కావలసినవారు తూ॥గో॥జిల్లా కొవ్వూరు మండలం, కొవ్వూరు పట్టణంకు చెందిన పత్తివాడ రామారావు వద్దకు వెళ్ళి సదరు ఆస్తి అమ్మదలచి సదరు ఒరిజినల్ దస్తావేజులు వార్కి చూపించి వారు జిరాక్స్ అడుగగా కొవ్వూరు పట్టణంలో గల జూనియర్ కాలేజ్ వద్ద నున్న జిరాక్స్ షాపునకు వెళ్ళగా మార్గమధ్యలో మొత్తం డాక్యుమెంట్స్ పడిపోయినవి. దయచేసి దొరికినవారు క్రింద తెలియజేసిన అడ్రస్సుకు సమాచారం యివ్వగలరు అని కోరుచున్నాము.

శ్రీమతి బోనం బాలా త్రిపురసుందరి
W/o. ఎం.వెంకటేష్
డోర్ నెం. 2-11-25సి-1,
ఆంధ్రాబ్యాంకు ఎదురుగా, అన్నపూర్ణ నగర్
ఉప్పల్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణా రాష్ట్రం

పాస్‌పోర్టు పోయినది

నిడదవోలు మండలం, సమిశ్రగూడెం గ్రామం, డి.నెం. 7-170 కాపురస్తురాలు కొయ్య సుమిత్ర, తండ్రి: ధర్మన్న అను నా యొక్క **పాస్‌పోర్టు నెం. బి1783825** ది. 01-02-2024న నా యొక్క స్వగ్రామంలో అనగా సమిశ్రగూడెంలో ఇల్లు మారుతుండగా నా యొక్క పాస్‌పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

కొయ్య సుమిత్ర, తండ్రి: ధర్మన్న
సెల్: 8500077552

In the Court of the Civil Judge (Junior Division) at Bhimadole, Eluru District
O.S. 50/2019

Between:
Yalamarthi Sameera, rep. by her GPA Holder, Yalamarthi Sudharani ***...Plaintiff***
Vs
Yalamarthi Rammohana Rao Chowdary & Others ***...Defendants***

To:
కాకర్ల సీతాలక్ష్మి, (D4), W/o. అజయ్ గోష్, R/o. D.No. 4-21, K.Bapaiah, పసలపూడి, ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు దావాను వాది అయిన యలమర్తి సమీర గారు భీమడోలు కోర్టులో ప్రతివాదులపై దాఖలు చేసియున్నారు. సదరు దావా గ్రంథంలో 4వ ప్రతివాది అయిన కాకర్ల సీతాలక్ష్మి, W/o. అజయ్ గోష్, R/o. పసలపూడి, ఉండ్రాజవరం అను వారికి నోటీసు నిమిత్తం ది. 26-2-2024వ తేదీకి వాయిదా అయివున్నది. కావున 4వ ప్రతివాది పై కోర్టు వారి ఎదుట **ది. 26-2-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల వారిని ఎక్సుపార్టీ చేసి దావా తీర్మానము చేయబడును.

డి.సత్యనారాయణ
ఎస్.గోపాలకృష్ణ
భీమడోలు
ది.10-2-2024 వాది తరపు న్యాయవాదులు

In the Court of the Hon'ble Senior Civil Judge, Pithapuram
I.P. 8/2021

Between:
A.V.V.Satyanarayana ***...Petitioner***
AND
P.Ramachandra Rao & Others
...Respondents

R-10: Valluri Mahalakshmi, W/o. Veera Venkata Satyanarayana, Dwarakamai Apartments, 4th Floor, Ganjamvari Street, D.No. 25-6-12, Kakinada.
...R10 (10th Respondent)

పేపర్ పబ్లికేషన్

పై నంబరు దావాలో మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా పుచ్చుకొనక ఎవేడ్ చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం మీరు **ది. 19-02-2024వ సం॥ తేదీని ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారు ఎదుట హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేసుకొన వలెను. లేనియెడల పై గ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడునని శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం తెలియచేయడమైనది.

పిట్టల రాజేంద్రప్రసాదరావు
పిఠాపురం, సెల్: 9440771414

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 131/2023
O.S. No. 62/2023

Between:
గానుగుల శ్రీనివాసు ***-పిటిషనర్/వాది***
AND
శింగంశెట్టి నాగబాబు & అనదర్
-రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To:
1. శింగంశెట్టి నాగబాబు, S/o. లేటు గోవిందు, వయస్సు 30 సం॥లు, వ్యాపారం, జోళ్ళ సత్యనారాయణ ఇంటి ఎదురుగా, ఇందిరా కాలనీ, ఆంజనేయస్వామి గుడి దగ్గర, మూలస్థానం, అగ్రహారం గ్రామం, ఆలమూరు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
2. శింగంశెట్టి లక్ష్మి, W/o. లేటు గోవిందు, వయస్సు 50 సం॥లు, గృహిణి, జోళ్ళ సత్యనారాయణ ఇంటి ఎదురుగా, ఇందిరా కాలనీ, ఆంజనేయస్వామి గుడి దగ్గర, మూలస్థానం, అగ్రహారం గ్రామం, ఆలమూరు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

-1, 2 రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

పై నెంబర్ దావాలో మీ ఇరువురికి కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపుతున్నా తీసుకొనక బుద్ధిపూర్వకంగా కోర్టు ప్రొసీడింగ్స్ తెలిసికూడా కాలయాపన చేయుచున్నారు. కావున మీరు ఇరువురూ **దివి. 01-03-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు నందు హాజరై పై నెంబర్ దావాలో మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నను తెలియజేసుకొనవలెను. ఆరోజున మీరు కోర్టుకు హాజరు కాని పక్షములో దావా మీకు వ్యతిరేకముగా తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

చర్లా సతీష్
ఆలమూరు న్యాయవాది, ఆలమూరు
ది.12-2-24 సెల్: 9030314955

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 62/2023

Between:
గానుగుల శ్రీనివాసు ***-వాది***
AND
శింగంశెట్టి నాగబాబు & అనదర్
-ప్రతివాదులు

To:
1. శింగంశెట్టి నాగబాబు, S/o. లేటు గోవిందు, వయస్సు 30 సం॥లు, వ్యాపారం, జోళ్ళ సత్యనారాయణ ఇంటి ఎదురుగా, ఇందిరా కాలనీ, ఆంజనేయస్వామి గుడి దగ్గర, మూలస్థానం, అగ్రహారం గ్రామం, ఆలమూరు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
2. శింగంశెట్టి లక్ష్మి, W/o. లేటు గోవిందు, వయస్సు 50 సం॥లు, గృహిణి, జోళ్ళ సత్యనారాయణ ఇంటి ఎదురుగా, ఇందిరా కాలనీ, ఆంజనేయస్వామి గుడి దగ్గర, మూలస్థానం, అగ్రహారం గ్రామం, ఆలమూరు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

-1, 2 ప్రతివాదులు

పై నెంబర్ దావాలో మీ ఇరువురికి కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపుతున్నా తీసుకొనక బుద్ధిపూర్వకంగా కోర్టు ప్రొసీడింగ్స్ తెలిసికూడా కాలయాపన చేయుచున్నారు. కావున మీరు ఇరువురూ **దివి. 01-03-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు నందు హాజరై పై నెంబర్ దావాలో మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నను తెలియజేసుకొనవలెను. ఆరోజున మీరు కోర్టుకు హాజరు కాని పక్షములో దావా మీకు వ్యతిరేకముగా తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

చర్లా సతీష్
ఆలమూరు న్యాయవాది, ఆలమూరు
ది.12-2-24 సెల్: 9030314955

IN THE HONOURABLE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM XIII ADDITIONAL METROPOLITAN MAGISTRATE, AT ANAKAPALLE

I.A. 79/2023 in O.S. No 71/2023
Between:
Jonnarapu Rajeswari and others
. . . Plaintiffs
And:
Sivakota Ashirvadam
. . . Defendant

NOTICE

To:
Sivakota Ashirvadam,
S/o Peda Appa Rao, D.No 9-171,
Kothapeta Village Gollapudi,
East Godavari District.

Please take notice that the above suit, which is filed against you for grant of permanent injunction, stands posted to **29-02-2024** for your appearance. If you have any objection you may attend either personally or through an advocate before the above said Court at **10.30 A.M. on 29-02-2024** failing which the matter will be decided exparte in your absence.

(By order of the Commission)

KANDREGULA LEELA HARI PRASAD,
Advocate, Gajuwaka,
Visakhapatnam-26,
Visakhapatnam, Cell: 81432 72790
Dt: 13-02-2024

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 28/2023
O.S. No. 175/2018

Between:
గద్దె అనంతలక్ష్మి ***...DHR***
AND
కూసు భవాని ***...JDR***

To:
కూసు భవాని, W/o. లేటు త్రిమూర్తులు, వయస్సు 50, గృహిణి, డో.నెం. 3-103, హైస్కూల్ దగ్గర, కేసవరం గ్రామం, మండపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. ***...JDR***

పై నెంబర్ E.P. లో మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపుతున్నా తీసుకొనక బుద్ధిపూర్వకంగా కోర్టు ప్రొసీడింగ్స్ తెలిసికూడా కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **దివి. 12-03-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు నందు మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై పై కేసులో మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ తెలియజేసుకోవలెను. ఆరోజున మీరు కోర్టుకి హాజరు కాని పక్షంలో పై కేసులో మీకు వ్యతిరేకముగా తీర్మానించబడునని ఇందు మూలంగా మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

చర్లా సతీష్
ఆలమూరు న్యాయవాది, ఆలమూరు
ది.12-2-24 సెల్: 9030314955

<u>బహిరంగ వేలం ప్రకటన</u>

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కొవ్వూరు
ఫైనల్ డిక్రీ నెం. 09/2011
ఒ.యస్. నెం. 780/2002

పిటీషనర్స్:
1. వందనపు చంద్రావతి
మరియు ఇతరులు
మరియు
రెస్పాండెంట్స్:
1. బొమ్మ సత్యనారాయణ
మరియు ఇతరులు

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి ఆదేశాల ప్రకారం పైన తెలిపిన దావా నెంబరులోని డిక్రీ అమలుపరుచు క్రమములో శ్రీ కోర్టు వారి ఆదేశాలపై నియమించబడిన అడ్వకేట్ కమిషనరు వారు జారీ చేస్తున్న బహిరంగ వేలం ప్రకటన.

పైన తెలియపరచిన దావా డిక్రీలో షెడ్యూలు ఆస్తి దొండపూడి గ్రామపంచాయతి, రాజంపాలెం గ్రామములోని 46 సెంట్ల 7 గజముల ఖాళీ స్థలములో టేకు చెట్లు, ఒక వేప చెట్టు మరియు పాతబడిన రైస్‌మిల్లు నందు గల పాత యినుము మిషనరీ మరియు చెక్కలు షెడ్యూలు ఆస్తి వద్ద బహిరంగ వేలం జరుపుట వలన వచ్చే ఆదాయమును కోర్టు వారికి జమ చేయవలసినందున సంబంధిత అధికారుల నుండి అనుమతులు పొందుట వలన **ది. 02-3-2024వ తారీకు ఉదయం 10.00 గం॥లకు** రాజంపాలెం గ్రామంలో షెడ్యూలు ఆస్తి వద్ద బహిరంగ వేలం నిర్వహించబడును అని తెలియజేయడమైనది.

<u>వేలం వేయు రకములు:</u> 1. టేకు చెట్లు, 2. వేప చెట్టు, పాత యినుము మిషనరీ మరియు చెక్కలు

మెరుపో గోపి
కొవ్వూరు అడ్వకేట్ / కమిషనర్
14-2-2024 సెల్: 9989279610